# కృష్ణస్తు భగవాన్ విశ్వం! విశ్వదేవుడు శ్రీకృష్ణుడే!

## చేరి యశోదకు శిశువితడు! దారుణి బ్రహ్మకు తండ్రియు నితడు సొలసి చూచినను సూర్యచంద్రులకు లలివెద చల్లెడు లక్ష్మణుడు అంటాడు అన్నమయ్య

కృష్ణస్తు భగవాన్ స్వయమ్ అంటారుగానీ, నేను 'కృష్ణత్ భగవాన్ విశ్వమ్' అంటాను. విశ్వమంతా కృష్ణుణ్ణే దేవునిగా, ఆదిదేవునిగా ధరణిని అన్ని అవతారములూ ధరించినవానిగా, ధర్మం సంస్థాపన నిమిత్తమే ఆయన అనేక రూపా (అవతారాల్లో)ల్లో అవతరించి, అవధ నుద్ధరించినట్టూ, ధరణి భారము తగ్గించి, దుష్టులను పరిమార్చి, శిక్షరక్షణ చేసిన ఆదిభగవానుడని పెద్దల నమ్మకం. ఆదినారాయణుడూ శ్రీకృష్ణుడనే పురాణాలన్నీ ప్రవచించాయ్; కురుక్షేత్ర సంగ్రామం మధ్యలో పార్థుణ్ణి సాకుగా తీసుకుని బోధించిన మహద్గ్రంథం 'భగవద్గీత'ను ఓ శిక్షణా శాస్త్రంగా, పృథ్వీ ఆప, వాయు, అగ్ని, వరుణ అనే పంచభూతములను ఆయనచే సృజింపబడినవంటూ! కర్మాచరణం, కర్మ ఆధీనం తన చూడ్కులతోనే నడుస్తూన్నవి. గీతాబోధ చేసి 'విశ్వవ్యాప్త భగవద్గీత'గా విఖ్యాత ధర్మానుష్ఠ గ్రంథంగా విశ్వవ్యాప్తి కావించినదీ ఆయనే!

**అండపిండ బ్రహ్మాండాలకు ఆధారభూతుడు అడ్డాల బాలుడు! ఆపద్భాంధవుడు! భువికి వచ్చి ఆనందవ్రజాన్ని, బృందావనాన్ని, ఆనందధామంగా మార్చిన కృష్ణుడు గోలోకకృష్ణుని అంశారూపుడు! అఖిల విశ్వ ఆదిదేవుడు!**

సాక్షాత్తూ శివాంశాసంభూతుడైన ఆదిశంకర భగవత్పాదుల వారు ఆసేతు హిమాచల పర్యంతమూ పాదచారులుగా పర్యటిస్తూ, పరమేశ్వరునితో అందరు దేవతలనూ స్తుతిస్తూ, స్తోత్రరచనం చేసి, దేవతామూర్తులైన తల్లులనుగూడా శత, త్రిశత, సహస్ర అష్టోత్తరములతో స్తుతించి, వేదవేదాంగాలకు వ్యాఖ్యలు వ్యాఖ్యానములు వ్రాసి, శివకేశవ అభేధమును పాటించారు.

ఏకం శాస్త్రం దేవకీ పుత్ర గీతం ఏకోదేవో దేవకీ పుత్ర ఏవ ఏకో మంత్రస్తస్య నామానియాని కర్మాప్యేకం తస్స దేవస్య సేవా!

అన్నారనగా – దాని భావం భగవద్గీత ఒక్కటే ఆధ్యాత్మిక శాస్త్రం, శ్రీకృష్ణుడొక్కడే దేవుడు, శ్రీకృష్ణుని దివ్యనామాలే మంత్రాలు – ఆ కృష్ణదేవదేవుని సేవ ఒక్కటే **మానవసేవే మాధవసేవ** యని దివ్య వాక్యం జనించింది. ఇహ నిరంతరమూ శ్రీకృష్ణ సేవలో తరించిన చైతన్య మహాప్రభువు, శ్రీకృష్ణ భక్తిలో పులకింతులవుతూ,

**నధనం, నజనం, నసుందరీం, కవితాం, న జగదీశ కామయే మమ జన్మని, జన్మనీశ్వరే, భవతాత్ భక్తీ రహైతే కీత్వయి ?**

– జగదీశా! ధనమును కూడబెట్టవలెననిగానీ, సౌందర్య వంతులైన స్త్రీలపై కోరికగానీ, అసంఖ్యాకమైన అను యాయులనుగానీ, కోరనయా! జన్మజన్మలయందు నిర్హేతుకమైన నీ (కృష్ణ) భక్తియుక్త సేవ ఒక్కటియే కోరుకునుచుందును కృష్ణా!

**అశ్లిష్య వాపాదరతాం పినఘుమామ్
ఆదర్శనాన్మర్శ హతాం కరో
యధా యధా వా విదధాతు
లంపటో, మత్ప్రాణనాథస్తు
స ఏవనా పరః**

– శ్రీకృష్ణుడే నాకు ప్రభువు – అన్యమైన ప్రభువుని యెరుగను.

**ఓం శ్రీకృష్ణాయ, గోవిందాయ,
గోపీ జనవల్లభాయ సువస్త్రస్మైవై నమో నమః**

**– కృష్ణుడే ఆదిదేవుడు! గోలోకంలో గోలోక కృష్ణునిగా, గోపగోపికా లోకంలో గోపాలకృష్ణుడుగా మహిమల్ని చూపాడు. భూమాత భారాన్ని తగ్గించాడు!! –**

సంస్కృతాన్ని మనం దేవభాషగా కొలుస్తాం. ఆ దేవభాషలో **'ఆకర్షణాత్ ఇతి కృష్ణః'** అన్నారు. ఆకర్షించే శక్తి కృష్ణుడొక్కరిలోనే ఉంది. అందరిచే ఆకర్షింపబడే వాడూ ఆరా ధింపబడేవాడు కృష్ణుడే! ఆయన ఆదిదేవుడు. మనకు తెలియని జీవనచైతన్య 'కృష్ణ కృష్ణ' అనగానే శరీరంలో ఓ మహత్తర చైతన్యం కలుగుతుంది. 'రామా రామా', 'కృష్ణా కృష్ణా' అంటాం. ఆ రెండూ ఆయనే! చైతన్య మహాప్రభువైతే కృష్ణుడే అన్ని అవతారములనూ ధరణిని ధరించాడు అన్నారు. ఒక్కొక్క అవతారం ఒక్కొక్క ప్రయోజనం కోసమే అవతరించిననూ, రామకృష్ణ అవతారములే పూర్ణావతారము లనీ, దుష్టశిక్షణ, శిష్టరక్షణా, ధర్మపాలన, ధర్మబోధనలకే ఈ అవతారములుగా పూర్ణావతారములవనిని అవతరించాయనెడి పురాణ పుర ప్రమాణ సత్యం.

**జయతితేఽధికం జన్మనా వ్రజః శ్రయత ఇందిరా శశ్వదత్రహి ।
దయిత దృశ్యతాం దిక్షుతాపకాఃత్వయి ధృతా సవస్త్వాం విచిన్వతే ॥**

కృష్ణా, నీవు జన్మించడంతో ఈ వ్రజ మండలం వైకుంఠము కంటెనూ విజయ వైభవంగా ఉన్నది. అందుచేతనే మహాలక్ష్మి ఈ ప్రదేశమున నిరంతరమూ అలంకరించుకుని వసించుచున్నది. మహదానంద పరిపూర్ణత నొందినదీ వ్రజధామం.

### కృష్ణుడు నిత్య ఆహ్లాదప్రియుడు

బుజ్జి బుజ్జి నడకల్నుంచీ ఆయన అపురూప తేజస్వరూపాన్ని, షోడశ కళల పరిపూర్ణ సౌందర్య రూపాన్నీ వర్ణించిన అశేష కవులు, ఆ దైవ స్వరూపాన్ని ఎన్నో విధాలుగా వర్ణించారు. లీలాశుకులువారు శ్రీకృష్ణ కర్ణామృతంలో బాలకృష్ణ రూపాన్ని వర్ణించిన తీరు రమణీయం!

**శ్లో॥ కస్తూరీ తిలకం లలాటఫలకే, వక్షస్థలే కౌస్తుభం
నాసాఽగ్రే నవమౌక్తికం, కరతలే వేణుం, కరే కంకణమ్
సర్వాంగే హరిచందనంచ, కలయన్, కంఠేచ ముక్తాఽవళిం
గోపస్త్రీ పరివేష్ఠితో, విజయతే, గోపాల చూడామణీ!**







